సాక్షి చిత్తూరు

గురువారం । 16 మార్చి । 2023



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.53,000
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,200
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.67,000
రిటైల్ వెండి గ్రాము	రూ.69

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	34	23
తిరుపతి	36	23
తిరుమల	30	19
గూడూరు	34	26
నగరి	36	24

సిరులతల్లికి క్షీరాధివాసం



తిరుపతి అలిపిరి : చెన్నైలో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో బుధవారం క్షీరాధివాసం నిర్వహించారు. ఆగమ సలహాదారుడు శ్రీనివాసాచార్యులు, చెన్నై స్థానిక సలహా మండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, డిప్యూటీ ఈఓ విజయకుమార్ పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

కౌంటింగ్‌కు పటిష్ట బందోబస్తు

- విజయోత్సవాలు, ర్యాలీలు నిషేధం
- జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి



ఎస్పీ రిశాంత్‌రెడ్డి

చిత్తూరు అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని తన కార్యాలయం నుంచి బుధవారం ఏర్పాట్లపై పోలీసు అధికారులతో టెలీ కాన్ఫెరెన్స్ నిర్వహించి సూచనలిచ్చారు. లైటింగ్, సీసీ కెమెరాల పనితీరు, అభ్యర్థులు, ఏజెంట్లు, అధికారుల వాహనాల ఎంట్రీ, పార్కింగ్ తదితర విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. కౌటింగ్ సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగంతో సమష్టిగా పని చేయాలని తెలిపారు. కౌంటింగ్ ఫలితాల అనంతరం విజయోత్సవాలు, ర్యాలీలు నిషేధమన్నారు. నిబంధన లను ఉల్లంగిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం డీఎస్పీ శ్రీనివాసమూర్తి స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద బందోబస్తు హాజరైన సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

కౌంటింగ్ కేంద్రానికి రీపోలింగ్ బ్యాలెట్ బాక్సులు



బ్యాలెట్ బాక్సులను పరిశీలిస్తున్న జేసీ వెంకటేశ్వర్

చిత్తూరు కలెక్టరేట్ : తిరుపతి జిల్లా కేంద్రంలో రెండు కేంద్రాల్లో బుధవారం నిర్వహించిన రీపోలింగ్ బ్యాలెట్ బాక్సులను చిత్తూరు ఎస్వీ సెట్ కౌంటింగ్ కేంద్రానికి చేర్చారు. వీటిని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ పరిశీలించారు. అనంతరం ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్, డీఆర్‌వో రాజశేఖర్ తేదితరులు పాల్గొన్నారు.

25 నుంచి ఇంటర్వ్యూలు

చిత్తూరు అగ్రికల్చర్: జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో స్టాఫ్ అసిస్టెంట్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు ఈనెల 25, 26, 27, 28 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సీఈఓ మనోహర్‌గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 9,10 తేదీల్లో ఈ పోస్టులకు ఐబీపీఎస్ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారన్నారు. పరీక్షలో అర్హత సాధించ వారి జాబితా విడుదల చేసినట్లు తెలిపారు. అర్హులైనవారు http://dccbchittoor.org వెబ్‌సైటును సందర్శించి కాల్‌లెటర్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. చిత్తూరు డీసీసీబీలో జరిగే ఇంటర్వ్యూలకు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు.



కౌంటింగ్ సిబ్బందికి సూచనలిస్తున్న రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరి నారాయణన్



సమావేశంలో పాల్గొన్న కౌంటింగ్ సిబ్బంది

నేడే మండలి కౌంటింగ్

- ఆర్‌వీఎస్ కళాశాలల్లోని రెండు కేంద్రాల్లో కౌంటింగ్
- ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ
- పట్టభద్రులకు 70.66 శాతం, టీచర్లకు 89.34 శాతం పోలింగ్
- సీసీ కెమెరాల నిఘా నీడన మూడు షిఫ్టుల్లో ఓట్ల లెక్కింపు
- భారీ బందోబస్తు.. పటిష్ట ఏర్పాట్లు



కౌంటింగ్‌కు ఏర్పాటు చేసిన టేబుళ్లు

సాక్షి, చిత్తూరు/కలెక్టరేట్ : తూర్పు రాయలసీమ పరిధిలోని ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో జరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎంఎల్‌సీ స్థానాల ఎన్నికల ఓట్ల లెక్కింపు గురువారం నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని ఆర్‌వీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఇందుకోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరి నారాయణన్, జేసీ వెంకటేశ్వర్, డీఆర్‌వో రాజశేఖర్ కౌంటింగ్ ప్రక్రియపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు జారీచేశారు. పట్టభద్రుల స్థానానికి 22 మంది అభ్యర్థులు, టీచర్ల స్థానానికి 8 మంది పోటీలో ని లవడం ఒక రికార్డయితే, భారీగా పోలింగ్ నమోదు కావడం మరో రికార్డు. ఓట్ల లెక్కింపుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సాధారణ ఎన్నికలతో పోలిస్తే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే విధానంతోపాటు లెక్కింపు ఎంతో విభిన్నంగా ఉంటుంది. సాధారణ ఎన్నికల్లో ప్రత్యర్థి కంటే ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా విజేతగా ప్రకటిస్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యత ఓట్ల విధానంలో ఫలితాలు ఎప్పుడు, ఎటు మారతాయో చెప్పడం కష్టం. పోలైన ఓట్లలో 50 శాతం కంటే ఒక ఓటు అధికంగా వచ్చే వరకు లెక్కింపు కొనసాగిస్తారు. ఆ తర్వాతనే విజేతను ప్రకటిస్తారు. ఈసారి పట్టభద్రుల ఎన్నికలకు 3,79,810 మందికి గాను 2,68,387 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 27,694 మందికి గాను 24,741 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండు స్థానాలకు అభ్యర్థులు ఎక్కువగా ఉండడంతో లెక్కింపునకు ఎంత సమయం పడుతుందో కూడా చెప్పలేని పరిస్థితి.

ఉదయం 8 గంటలకు ప్రారంభం

ఉదయం 8 గంటలకు సీసీ కెమెరాల నిఘాలో బ్యాలెట్ బాక్సులు ఓపెన్ చేయనున్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ పేపర్లు ఓపెన్ చేసి, పోలైన ఓట్లను 25 చొప్పున బండల్స్ కడతారు. సాయంత్రం మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కిస్తారని, ఈ ప్రక్రియ పూర్తి కావడానికి 24 గంటల నుంచి 36 గంటలు పట్టే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతో అభ్యర్థి ఎవ్వరూ గెలవకపోతే, ఎలిమినేషన్ పద్ధతిలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగిస్తారు. సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ పర్యవేక్షణలో లెక్కింపు ప్రక్రియ జరుగనుంది.

మూడు షిఫ్టుల్లో కౌంటింగ్

ఎస్వీసెట్ లా కళాశాలలో ఉపాధ్యాయ ఎన్నికల ఓట్ల కౌంటింగ్, ఎస్వీ సెట్ ఇంజినీరింగ్ కళాశాలలో పట్టభద్రుల ఎన్నికల ఓట్ల కౌంటింగ్ జరుగనుంది. పట్టభద్రుల ఓట్ల కౌంటింగ్‌కు ఒకే హాల్‌లో 40, ఉపాధ్యాయ ఎన్నికల కౌంటింగ్‌కు ఒకే హాల్‌లో 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. మూడు షిఫ్టుల్లో సిబ్బంది పనిచేసేలా చర్యలు తీసుకున్నారు. అదనపు సిబ్బందిని సైతం నియమించారు. గురువారం సాయంత్రం వరకు బండల్స్ కట్టే ప్రక్రియ ముగిసే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో 193 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 551 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 172 మంది మైక్రో అబ్జర్వర్‌లు మొత్తం 916 మంది విధుల్లో పాల్గొంటున్నారు.

కట్టుదిట్టమైన ఏర్పాట్లు



కౌంటింగ్ కట్టుదిట్టంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేశాం. పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం. పారదర్శకంగా, వేగంగా నిర్వహిస్తాం. కౌంటింగ్ సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం శిక్షణ ఇచ్చాం.

– హరి నారాయణన్, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్

నిఘా నీడలో కౌంటింగ్



కౌంటింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేశాం. సీసీ కెమెరాల పర్యవేక్షణలో కౌంటింగ్ కొనసాగుతుంది. మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు. పట్టభద్రుల ఎన్నికల ఓట్ల లెక్కింపునకు 40 టేబుళ్లు, ఉపాధ్యాయ ఓట్ల కౌంటింగ్‌కు 14 ఏర్పాటు చేశాం.

– వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్, చిత్తూరు

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- 20 నిమిషాల ఆలస్యంతో పరీక్ష రాయలేకపోయిన విద్యార్థిని
- ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల తనిఖీ



పీసీఆర్ కేంద్రంలో కమిషనర్ అరుణ, డీఎస్పీ శ్రీనివాసమూర్తి తనిఖీ

చిత్తూరు కలెక్టరేట్: ఇంటర్మీడియెట్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం 15 నిమిషాలకు ముందు లోనికి అనుమతించారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ ఘటనలు చోటు చేసుకోలేదని అధికారులు ప్రకటించారు. అరగొండ నుంచి ఓ విద్యార్థిని పీసీఆర్ పరీక్ష కేంద్రానికి ఉదయం 9.20 నిమిషాలకు విచ్చేసింది. ఆర్టీసీ బస్సు ఆలస్యం కావడంతో అరగొండ నుంచి రాలేకపోయానని ఆ విద్యార్థిని వెల్లడించింది, పరీక్షకు అధికారులు అనుమతించకపోవడంతో కన్నీరు మున్నీరై వెనుదిరిగింది. పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ మెంబర్ శరత్‌చంద్ర, ఇతర అధికారులు తనిఖీ చేశారు. చిత్తూరు మున్సిపల్ కమిషనర్ అరుణ, చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి పీసీఆర్ జూనియర్ కళాశాల సెంటర్‌లో పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.

విధుల్లో లేని వ్యక్తులు హల్ చల్

కొంగారెడ్డిపల్లె, మురుగానిపల్లె, గిరింపేట, మిట్టూరు కేంద్రాల వద్ద ప్రైవేట్ వ్యక్తులు ఐడీ కార్డులు లేకుండా విద్యార్థులను తనిఖీ చేయడం, పరీక్ష కేంద్రాల్లోకి వెళుతున్నా ఎవరూ పట్టించుకోలేదు.

పరీక్ష కేంద్రాల తికమక..

మురుగానిపల్లెలో శ్రీవివేకానంద పేరుతో రెండు పరీక్ష కేంద్రాలకు అధికారులు అనుమతులు ఇచ్చారు. చివరి సమయంలో పరీక్ష కేంద్రానికి వచ్చిన పలువురు విద్యార్థులు తికమకకు లోనయ్యారు. అక్కడున్న సిబ్బంది మీ పరీక్ష కేంద్రం ఇక్కడ కాదు అని చెప్పడంతో ఆ విద్యార్థులు మరో సెంటర్ వద్దకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

అంబరాన్నంటిన పుంగనూరు జాతర



జాతరలో భక్తజనం (ఇన్‌సెట్) విశేషాలంకరణలో సుగుటూరు గంగమ్మ

- స్త్రీ వేషధారణలు, గెరిగలతో మొక్కులు తీర్చుకున్న భక్తులు
- భక్తజన సంద్రమైన పుంగనూరు

పుంగనూరు: జమీందారుల కులదైవమైన శ్రీసుగుటూరు గంగమ్మ జాతర బుధవారం అంబరాన్నింటింది. మన రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు నుంచి అశేషంగా భక్తులు తరలిరావడంతో పట్టణం జనసంద్రమైంది. అమ్మవారిని గజమాలలు, నిమ్మకాయల మాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం జమీందారీ కుటుంబసభ్యులు తొలిపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. వేలాది మంది భక్తులు స్త్రీ వేషధారణలో గెరిగెలతో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. తోపులాటలు చోటు చేసుకోకుండా బారికెడ్లు నిర్మించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయం ప్రాంగణంలో చలువ పందిళ్లు, షామి యానాలు వేశారు. వైద్యశిబిరాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు నిర్వహించారు. కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా, డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, సీఐ మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అమ్మవార్లకు కూడా బుధవారం జాతర నిర్వహించారు.

కోలాహలంగా నిమజ్జన ఊరేగింపు

రెండు రోజుల శ్రీసుగుటూరు గంగమ్మ జాతర బుధవారం రాత్రి వైభవంగా ముగిసింది. జమీందారులు మలిపూజలు నిర్వహించారు. రాత్రి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి, గురువారం వేకువజామున నిమజ్జనం చేసి, అమ్మవారి విగ్రహాన్ని జమీందారులకు అప్పగించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వేలాది మంది పూజలు చేశారు.

ఒకప్పుడు సకాలంలో వర్షాలు కురిసేవి కాదు.. వేలాది అడుగుల వరకు బోరు వేసినా నీరు పడేది కాదు.. సాగునీటి కటకట తప్పేది కాదు.. దీంతో అప్పటి ప్రభుత్వం ఆయా ప్రాంతాలను డార్క్ ఏరియాలు (క్షామపీడిత ప్రాంతాలు)గా ప్రకటించింది. కొత్తగా వ్యవసాయబోర్లు వేయడంపై నిషేధం విధించింది.. కనీసం విద్యుత్ కనెక్షన్ కూడా ఇవ్వకూడదని ఆదేశాలు జారీ చేసింది. తదనంతర కాలంలో భూగర్భజలమట్టం ఆశాజనకంగా పెరిగినా ఉత్తర్వులను సవరించడంలో గత టీడీపీ సర్కార్ నిర్లక్ష్యం వహించింది. అన్నదాత ఆక్రోశాన్ని పెడచెవిన పెట్టింది. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే రైతుల ఇక్కట్లను గుర్తించింది. క్షామ పీడిత గ్రామాల్లో పకడ్బందీగా సర్వే చేయించింది. ఆ మేరకు గత ఏడాది కొన్ని ప్రాంతాలను డార్క్ ఏరియా జాబితా నుంచి తొలగించింది. ప్రస్తుతం మరో 191 ఊళ్లపై ఆంక్షలు తొలగించి వ్యవసాయబోర్లు వేసుకునేందుకు అనుమతులు మంజూరు చేసింది. ప్రభుత్వ నిర్ణయంపై అన్నదాతల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతోంది.



నాడు క్షామం.. నేడు క్షేమం

- రైతులకు తీరిన 'డార్క్ ఏరియా' శాపం
- 191 గ్రామాలపై తొలగిన నిషేధం
- కొత్తగా వ్యవసాయ బోర్లు, విద్యుత్ సర్వీసులకు అనుమతి
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం



డార్క్ ఏరియాలో ఆయిల్ ఇంజన్ వేస్తున్న రైతు (ఫైల్)

పలమనేరు : ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని రైతులకు డార్క్ ఏరియాల శాపం తీరింది. ఏళ్ల తరబడి కొత్త వ్యవసాయ బోర్లు వేసుకొనేందుకు, విద్యుత్ కనెక్షన్ పొందేందుకు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించింది. జిల్లాలో ఓవర్ ఎక్స్‌ప్లోటెడ్ గ్రామాల జాబితానుంచి 191 గ్రామాలను తొలగించింది. కొత్త ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలోని కేవలం ఆరు గ్రామాలు మాత్రమే డార్క్ ఏరియాలుగా ఉంటాయి. ఆ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు జిల్లా అధికారులతోపాటు సంబంధిత ట్రాన్స్ ఏడీలకు ఈ నెల 14వ తేదీన అందాయి. దీంతో డార్క్ ఏరియా జాబితానుంచి తొలగింపబడిన ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తొలగిన సమస్య

ఏపీ వాల్టా చట్టం–2002 (ఏపీ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ యాక్టు–2002) మేరకు అప్పటి ప్రభుత్వం భూగర్భజలాల ఆధారంగా ఓవర్‌ఎక్స్‌ప్లోటెడ్ విలేజెస్‌లో భారీగా భూగర్భజలాలు అడుగంటాయని గుర్తించింది. జిల్లాలోని వందలాది గ్రామాల్లో కొత్తగా బోర్లు వేయకుండా నిషేధం విధించింది. ఆపై వర్షాలు పడి భూగర్భజలాలు పెరిగినా ఆయా గ్రామాలను నిషేధిత జాబితానుంచి తొలగించకుండా నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారింది. వర్షాలు కురిసినా రైతులు బోర్లు వేసుకోలేక పంటలు సాగు చేసుకోలేని దుస్థితి ఏర్పడింది. దీనిపై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దృష్టి సారించింది. పెరిగిన భూగర్భజలాల ఆధారంగా 2022 అగస్టులో గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌తో కొత్త జాబితా తయారు చేయించింది. దీని ప్రకారం డార్క్ ఏరియా పరిధిలోని పలు గ్రామాల్లో నిషేధం తొలగించింది. ప్రస్తుతం విడుదల చేసిన జీఓ ఎంఎస్ నంబర్ 7 ద్వారా కేవలం ఆరు గ్రామాలు మాత్రమే డార్క్ ఏరియాలుగా మిగిలాయి. గుడుపల్లె మండలం జరుగుకొండ, సంగనపల్లె, సొడిగానిపల్లె, కుప్పం మండలంలోని ఎల్లజ్జనూరు, కుప్పం, కమతమూరులు మాత్రమే క్షామ పీడిత ప్రాంతాలుగా పరిగణించబడతాయి.

అన్నదాతకు అండగా ఉంటాం



డార్క్ ఏరియా గ్రామాల్లోని రైతులు ఇప్పటి వరకు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వం వారిని పట్టించుకోలేదు. ఈ సమస్యను పలువురు రైతులు, ప్రజా ప్రతినిధులు మా దృష్టికి తీసుకువచ్చారు. అన్నదాతకు అండగా నిలబడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో చర్చించాం. ఆయన ఆదేశాల మేరకు 191 గ్రామాలపై నిషేధం తొలగింది. ఇకపై వారు యథేచ్ఛగా బోర్లు వేసుకోవచ్చు. విద్యుత్ సర్వీసు తీసుకోవచ్చు.

– మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రైతులకు తీపి కబురు



ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని 191 గ్రామాలను డార్క్ ఏరియా జాబితా నుంచి తొలగించారు. ఆయా ప్రాంతాల రైతులకు ఇది నిజంగా తీపి కబురే. ఇకపై వారు ఎలాంటి అభ్యంతరాలు లేకుండా వ్యవసాయ బోర్లు వేసుకోవచ్చు. విద్యుత్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వెంటనే నూతన సర్వీసులు మంజూరు చేస్తాం.

– కృష్ణారెడ్డి, ట్రాన్స్‌కో ఎస్‌ఈ (ఆపరేషన్స్), తిరుపతి

నిషేధం తొలగిన ప్రాంతాలు

మండలం	గ్రామాల సంఖ్య
బంగారుపాళెం	01
చంద్రగిరి	02
చౌడేపల్లె	02
జీడీనెల్లూరు	05
గుడుపల్లె	22
ఐరాల	03
కలికిరి	01
కార్వేటినగరం	07
కుప్పం	20
పాకాల	02
పాలసముద్రం	03
పెద్దపంజాణి	05
పెనుమూరు	03
పులిచెర్ల	07
పూతలపట్టు	09
రామకుప్పం	15
రామచంద్రాపురం	10
రామసముద్రం	09
రేణిగుంట	02
శాంతిపురం	07
సదుం	01
ఎస్‌ఆర్‌పురం	14
తవణంపల్లె	05
తిరుపతి	09
వడమాలపేట	06
వెదురుకుప్పం	03
వి.కోట	04
పలమనేరు	04
బైరెడ్డిపల్లె	07
గంగవరం	03

పదకవితా పితామహుడు అన్నమయ్య

- 520వ వర్ధంతి కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీటీడీ ఈఓ ధర్మారెడ్డి

తిరుపతి అలిపిరి : శ్రీతాళ్లపాక అన్నమాచార్యుల వారు పదకవితా పితామహునిగా శ్రీవారికి విశేషసేవలందించారని టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి కొనియాడారు. ఆ మహనీయుని 520వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బుధవారం ఈ మేరకు తిరుపతిలోని పరిపాలన భవనంలో కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతి, తిరుమల, తాళ్లపాకలో వర్ధంతి కార్యక్రమాలు జరిపించనున్నట్లు వివరించారు. పోస్టర్ ఆవిష్కరణలో టీటీడీ జేఈఓ సదా భార్గవి, ఎఫ్ఏసీఏఓ బాలాజీ, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాలరావు, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు విభీషణశర్మ పాల్గొన్నారు.



క్లుప్తంగా

మీడియా సెంటర్ తనిఖీ



చిత్తూరు కలెక్టరేట్ : ఎస్వీ సెట్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ తనిఖీ చేశారు. కౌంటింగ్ కవరేజ్ కు విచ్చేసే జర్నలిస్టుల కోసం మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేశారు. అవసరమైన ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేయాలని సమాచార శాఖ డీడీ పద్మజను జేసీ ఆదేశించారు. ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్ పాల్గొన్నారు.

కూరగాయల వాహనం బోల్తా



బంగారుపాళెం : మండలంలోని కేజీ సత్రం వద్ద బుధవారం చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిపై కూరగాయల లోడ్ వాహనం బోల్తాపడింది. ఈ సంఘటనలో డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. పలమనేరు నుంచి తమిళనాడు రాష్ట్రం షోలింగర్‌కు కూరగాయల లోడ్‌తో వెళుతున్న టాటా ఎస్ వాహనం కేజీ సత్రం వద్దకు రాగానే టైరు పచర్ కావడంతో అదుపుతప్పి వైవేలో బోల్తాపడింది. డ్రైవర్ మినహా ఎవ్వరు వాహనంలో లేరు. డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు తగలలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పంట పొలాలపై గజరాజుల విధ్వంసం

ఐరాల : మండలంలోని అటవీ ప్రాంత సరిహద్దు గ్రామాలైన గూబలవారిపల్లె, చుక్కావారిపల్లెలో మంగళవారం రాత్రి ఏనుగుల గుంపు పంటలపై దాడి చేశాయి. గూబలవారిపల్లెలో రైతు సేతురాంకు చెందిన పశుగ్రాసం తొక్కి నాశనం చేశాయి. మామిడి చెట్ల కొమ్మలను విరిచేశాయి. చంద్రశేఖర్, రామూర్తికి చెందిన మామిడి చెట్ల కొమ్మలను విరిచేశాయి. చుక్కావారిపల్లెకు చెందిన రైతులు వెంకటస్వామి, నాగయ్యకు చెందిన అరటి పంటను ధ్వంసం చేశాయి. మామిడి చెట్ల కొమ్మలను విరిచేశాయి. పశుగ్రాసం తిని, తొక్కి నాశనం చేశాయి. బోరు, పైపులైన్లను ధ్వంసం చేశాయి. సుమారు రూ.30 వేల పంట నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు వాపోయారు.

గుట్టూరుతండాలో ఏనుగుల సంచారం

రామకుప్పం: వీర్నమల అటవీపరిధిలో ఏనుగులు సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. బుధవారం రాత్రి ఏనుగుల గుంపు రామాపురం తండా నుంచి గుట్టూరుతండా వైపు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. అటవీ అధికారులు స్పందించి ఏనుగుల దాడుల నుంచి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

పంటలపై ఒంటరి ఏనుగు బీభత్సం

కుప్పంరూరల్: కుప్పం మండలం, నాయనూరు, కంగుంది అటవీ ప్రాంతంలో ఒంటరి ఏనుగు పంటలపై దాడి చేసి బీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి పూట నాయనూరు, కంగుంది అటవీ ప్రాంతాల్లోని పంట పొలాలపై విరుచుకుపడింది. అరటి, టమాటా పంటలను తిని, కొంత తొక్కి నష్టపరిచింది. బుధవారం ఉదయం అటవీ అధికారులు ఏనుగును ననియాల అటవీ ప్రాంతం వైపునకు తరలించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఏనుగు ననియాల అటవీ ప్రాంతంలో గుంపు కోసం ఒంటరి ఏనుగు వెతుకుతున్నట్లు తెలిపారు.



ఐరాల : ధ్వంసమైన మామిడి చెట్లు

ఆర్జిత సేవలను సద్వినియోగం చేసుకోండి

–కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి



కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయం

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో నూతనంగా ప్రారంభించిన ఆర్జిత సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి కోరారు. ఈనెల 4న సహస్రనామార్చన సేవ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సేవ ఉదయం 6 గంటల నుంచి 6.30 గంటల వరకు జరుగుతుందని, రూ.1000 టికెట్ తీసుకుంటే ఇద్దరు భక్తులు పాల్గొనవచ్చని వివరించారు. ఈనెల 5న ఉదయాస్తమాన సేవ ప్రారంభించామని, రూ.లక్ష టికెట్ తీసుకుంటే పది సంవత్సరాల పాటు, సంవత్సరంలో ఒక రోజు ఇద్దరు భక్తులకు, వారితో పాటు 12 సంవత్సరాల లోపు పిల్లలు అనుమతిస్తారని, ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు జరిగే 13 సేవల్లో పాల్గొనవచ్చని తెలిపారు. భక్తులకు రెండు రోజుల పాటు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. భక్తుల కోరిక మేరకు ఇంకా పలు ఆర్జిత సేవలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఆటోలోనే ఇంటర్ పరీక్ష..



ఆటోలో పరీక్ష రాస్తున్న రవిచంద్ర రాహుల్

పెద్దపంజాణి: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ విద్యార్థికి ఆటోలోనే పరీక్ష రాసేలా అధికారులు సహకరించారు. మండలంలోని శ్రీరామాపురం పరీక్ష కేంద్రం వద్ద బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాలు.. పలమనేరు మండలం జల్లిపేట గ్రామానికి చెందిన రామకృష్ణయ్యగారి రవిచంద్ర కుమారుడు రవిచంద్ర రాహుల్ పలమనేరు పట్టణంలోని మధు విద్యానికేతన్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియెట్ సీఈసీ చదువుతున్నాడు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలికి తీవ్రంగా గాయం కావడంతో రాడ్లు అమర్చారు. కాలు కింద పెట్టి నడవలేని స్థితిలో ఉన్నాడు. ఈ క్రమంలోనే పరీక్షలు రాయాల్సి రావడంతో కుటుంబ సభ్యుల సహకారంతో ఆటోలో పరీక్ష కేంద్రానికి చేరుకున్నాడు. విద్యార్థి సంకల్పాన్ని, దీనస్థితిని గుర్తించిన పరీక్ష కేంద్రం అధికారులు ఆటోలోనే పరీక్ష రాసేలా చర్యలు తీసుకున్నారు. సిబ్బంది పర్యవేక్షణలో రవిచంద్ర పరీక్ష రాశాడు.

సారా విక్రేత అరెస్ట్

చిత్తూరు అర్బన్: బంగారుపాళ్యం మండలం పులిమడుగు క్రాస్ వద్ద ఎస్ఈబీ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, అమ్ముతున్న సభాకాంతి(29) అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ దాడుల్లో సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ మోహన్ బాబు, సిబ్బంది కృష్ణయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియమే ఆరోగ్యానికి మంచిది

బంగారుపాళ్యం: సేంద్రియ సాగుతో ఉత్పత్తి అయ్యే పంట దిగుబడులు ఆరోగ్యానికి మంచివని బంగారుపాళ్యం మండలం, దండువారిపల్లెకు చెందిన ఆదర్శరైతు జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మహారాష్ట్రలోని గార్గేబాబా అమరావతి యూనివర్సిటీలో జరిగిన సెమినార్‌లో పాల్గొని ప్రసంగించారు. యువత స్మార్ట్ ఫోన్లు, సమాజిక మాధ్యమాలతో సమయాన్ని వృథా చేసుకోకుండా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. రసాయనాలతో పండించే పంటలు ఆరోగ్యానికి వినాశనమని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ పితామహుడు పాలేకర్ జన్మించిన మహారాష్ట్రలో సేంద్రియ వ్యవసాయంపై మాట్లాడడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.

సైబర్ నేరాలపై గ్రామీణులకు అవగాహన



చౌడేపల్లె : సమావేశంలో మాట్లాడుతున్న డీఐజీ రవిప్రకాష్

- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- బోయకొండ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై చర్యలు
- డీఐజీ రవిప్రకాష్

పలమనేరు/చౌడేపల్లి: నేరాల నియంత్రణకు గ్రామీణ ప్రాంతాల వారికి సైబర్, సోషల్ మీడియా పరిచయాల ద్వారా జరిగే నష్టాలపై అవగాహన కల్పించాలని పోలీసు అధికారులను అనంతపురం రేంజ్ డీఐజీ ఎం.రవిప్రకాష్ ఆదేశించారు. బుధవారం పలమనేరు డీఎస్పీ, చౌడేపల్లె సర్కిల్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్లు, సోషల్‌మీడియా కారణంగా మైనర్ బాలికలు పెడదోవపడుతున్నారని తెలిపారు. దీంతో ఎలోప్‌డ్ కేసులు పెరుగుతున్నాయన్నారు. పలమనేరు పోలీసు సబ్‌డివిజన్‌లో నేరాలు అధికంగా ఉన్నాయన్నారు. ఇక్కడి జరిగిన హత్యలను పరిశీలిస్తే ఎక్కువగా వివాహేతర సంబంధాలు, కక్షల కారణంగా జరిగినట్టు తెలుస్తోందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలపై అఘాయిత్యాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. బాలికలను ప్రలోభపెట్టేవారిని నియంత్రించేలా తమశాఖ ఓ ప్రణాళిక ప్రకారం పనిచేస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రవర్తనపై నిఘా ఉంచాలని సూచించారు. వన్యప్రాణుల వేటకోసం కొందరు ఏర్పాటు చేసే కరెంట్ తీగలతో జనం ప్రాణాలు పోతున్నాయన్నారు. దీనిపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించామన్నారు. రేషన్‌బియ్యం, ఎర్రచందనం, కర్నాటక మద్యం అక్రమరవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌లను గుర్తించి నివారణకు రవాణాశాఖ, ఆర్‌అండ్‌బీ అధికారులతో సంయుక్తంగా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బోయకొండ గంగమ్మ ఆలయం వద్ద, పరిసర ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల గుర్తించాలని సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. చౌడేపల్లె, పలమనేరు పోలీసుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్పీ రిషాంత్‌రెడ్డి, డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, సీఐ మధుసూదనరెడ్డి, చంద్రశేఖర్, ఎస్ఐలు రవికుమార్,ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.

జాతరకు వస్తుండగా..

- రెండు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి
- ఇద్దరికి గాయాలు



మృతి చెందిన తేజశ్రీ

పుంగనూరు: పట్టణ సమీపంలో బుధవారం రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతిచెందగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. పట్టణానికి చెందిన రమేష్, తేజశ్రీ (25) జాతరకు నడిచివస్తుండగా ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం అతివేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో తేజశ్రీ తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. రమేష్ స్వల్పంగా గాయపడ్డాడు. తేజశ్రీ మృతదేహం పోస్టుమార్టంలో ఆలస్యం చేశారని సాయంత్రం కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేశారు. పోలీసులు వచ్చి జోక్యం చేసుకోవడంతో సద్దుమణిగింది. అలాగే చౌడేపల్లె మండలం యల్లకుట్లకు చెందిన రామయ్య(45) పుంగనూరు జాతరకు నడుచుకుంటూ వస్తున్నాడు. మేలుపట్ల వద్ద ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం అతివేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతన్ని 108లో మదనపల్లెకు తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలించారు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అవగాహనతోనే హక్కుల రక్షణ



సావనీర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

తిరుపతి రూరల్ : వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంపొందించుకుంటేనే హక్కుల రక్షణ సాధ్యమని జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి ప్రసాద్ తెలిపారు. బుధవారం తిరుపతిలోని డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు.

'స్వచ్ఛమైన ఇంధన పరివర్తన ద్వారా వినియోగదారులకు సాధికారత కల్పించడం' అనే అంశంపై సావనీర్ ఆవిష్కరించి అనంతరం సదస్సులో మాట్లాడారు. బొగ్గు, పెట్రోలు, డీజిల్ వంటి శిలాజ ఇంధనాలను అధికంగా వినియోగించడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతోందన్నారు. సహజ ఇంధనాల అన్వేషణ, పర్యావరణానికి అనుకూలమైన జీవనశైలికి కృషి చేయాలని సూచించారు. వినియోగదారుల సంఘం అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ వస్తు నాణ్యత, సేవాలోపం వల్ల నష్టపోతే రూ.5లక్షల వరకు పరిహారం కోరవచ్చన్నారు. ఫోరమ్‌కు చేసే ఫిర్యాదులపై ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. సెట్విన్ సీఈఓ మురళీకృష్ణ మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులనే కొనుగోలు చేయాలని అప్పుడే ప్రశ్నించే తత్వం వస్తుందన్నారు. జిల్లా ఆహార భద్రతాధికారి మద్దిలేటి మాట్లాడుతూ నాణ్యమైన ఆహార పదార్థాలనే భుజించాలని సూచించారు. సదస్సులో తూ.కొ శాఖ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వర్, స్వరాజ్యలక్ష్మి, అరుణ, జగదీశ్వర్, నర్మద, సురేంద్ర పాల్గొన్నారు.

గ్రామ పంచాయతి కార్యాలయం, కాణిపాకం

ఆ.క.నెం.05/2022 తేది. 14.03.2023

బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఐరాల మండలం, కాణిపాకం గ్రామ పంచాయతి మరియు కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానమునకు సంబంధించిన స్థలముల యందు నిలుపబడిన వాహనముల నుండి పార్కింగ్ ఫీజు 01.04.2023 నుండి 31.03.2024 వరకు ఒక సంవత్సర కాలము పాటు రుసుములు వసూలు చేసుకొను గుత్తహక్కును పొందుటకు గాను 23.03.2023వ తేది ఉదయం 10.30 గంటల నుండి 11.00 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. తదుపరి కాణిపాకం గ్రామ పంచాయతి కార్యాలయము నందు పంచాయతి కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. బహిరంగ వేలము తదుపరి సీల్డు టెండర్లు టెండరుదారుల సమక్షమున తెరువబడును. సదరు సీల్డు టెండరు నందు మరియు బహిరంగ వేలము నందు హెచ్చుపాట ఏదైతే దానినే పరిగణలోనికి తీసుకొనబడును. వేలములో పాల్గొనదలచిన వారు మరియు సీల్డు టెండరు దాఖలు చేయువారు రూ.10,00,000/-లు డిపాజిట్టు మరియు రూ.5,00,000/-లు మరింపు ధ్రువపత్రమును, మరింపు ధ్రువపత్రము లేనివారు రూ.15,00,000/- డిపాజిట్టు చెల్లించవలయును. డిపాజిట్టు పంచాయతి కార్యదర్శి, కాణిపాకం వారి పేరు మీద జాతీయ బ్యాంకుల, కాణిపాకం డిమాండు డ్రాఫ్టుగా తీసుకొని వేలమునకు ముందుగా అందజేయవలయును. వేలములో పాల్గొనదలచినవారు గ్రామ పంచాయతికి ఎటువంటి బకాయిలు ఉండరాదు. వేలములు గ్రామ పంచాయతి వారి ఆమోదమునకు లోబడి యుండును. హెచ్చుపాటదారుడు వేలము ముగిసిన మూడు రోజుల లోపుగ డిపాజిట్టు పోను మిగిలిన మొత్తమును డిమాండు డ్రాఫ్టు రూపములో చెల్లించవలెయును. పార్కింగ్ ఫీజు వసూలు రేట్లు, పార్కింగ్ స్థలముల వివరములు, షరతులు మరియు ఇతర విషయములు కార్యాలయపు పనివేళల యందు తెలుసుకొనవచ్చు. ఏకారణము తెలుపకనే వేలమును రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు పంచాయతి కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.

గమనిక: 1) సీల్డు టెండరు షెడ్యూల్ ఖరీదు రూ. 500/-లు, 2) సీల్డు టెండరు కొరకు దరఖాస్తు స్వీకరణ తేది మరియు సమయము 17.03.2023 నుండి 20.03.2023 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు, 3) టెండరు షెడ్యూల్ పొందు తేది మరియు సమయము 20.03.2023 నుండి 21.03.2023 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు, 4) టెండరు షెడ్యూల్ బాక్స్ నందు దాఖలు చేయు చివరి తేది మరియు సమయము ఉదయం 10.00 గంటల నుండి ఉదయం 11.30 గంటల వరకు.

శ్రీ కె.ఎస్.శాంతిసాగర్ రెడ్డి, సర్పంచ్, గ్రామ పంచాయతి కాణిపాకం

శ్రీ ఎ.మోహన్ రెడ్డి, ఛైర్మన్, స్వయంభు శ్రీ వరసిద్ది వినాయక స్వామి దేవస్థానం, కాణిపాకం

శ్రీ యమ్.సత్యం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతి, కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా

శ్రీ ఎ.వెంకటేష్, కార్యనిర్వహణ అధికారి మరియు సంయుక్త కలెక్టర్, స్వయంభు శ్రీ వరసిద్ది వినాయకస్వామి దేవస్థానం, కాణిపాకం, ఐరాల మం॥, చిత్తూరు జిల్లా

కర్ణాటక మద్యం స్వాధీనం..నిందితుడి అరెస్టు



నిందితుడి అరెస్ట్ చూపుతున్న సెబ్ పోలీసులు

పలమనేరు: పట్టణ సమీపంలోని ఎస్టేట్ క్రాస్ వద్ద స్థానిక సెబ్ పోలీసులు రూట్‌వాచ్‌లో భాగంగా గంగవరం మండలం దండపల్లెకు చెందిన విజయకుమార్ నుంచి 192 పాకెట్ల కర్ణాటక మద్యాన్ని సీజ్ చేసినట్టు సెబ్ సీఐ ఎల్లయ్య బుధవారం తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు పేర్కొన్నారు. ఇందులో సెబ్ ఎస్ఐలు రామదాసు, రామమూర్తి, భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సీజ్.. మహిళ అరెస్టు

చిత్తూరు అర్బన్ : చిత్తూరు నగరంలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ఇంద్రాణి (53)అనే మహిళను వన్‌టౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నగరంలోని మూడో రైల్వే గేటు వద్ద కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లు సీఐ నరసింహ రాజుకు సమాచారం అందడంతో తనిఖీలు చేపట్టారు. ఇంద్రాణి అనే మహిళ వద్ద 30 ప్యాకెట్ల కర్ణాటక మద్యం లభించడంతో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

శ్రీ సప్తకనికలమ్మ దేవాలయము

e-Procurement Tender

NIT NO.Q/COE/1295/2022-24 Dt: 12.12.2022

ప్రహరీగోడ నిర్మాణము, కట్ స్టోన్ ఫ్లోరింగ్ కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

కార్యనిర్వహణాధికారి

బడి బయటి పిల్లల నమోదుకు కమిటీ

చిత్తూరు కలెక్టరేట్ : రాష్ట్ర విద్యాశాఖ అధికారుల ఉత్తర్వుల మేరకు జిల్లాలో గ్రామ కమిటీల ద్వారా బడిబయటి పిల్లలను గుర్తించనున్నట్లు డీఈవో విజయేంద్రరావు, ఏపీసీ వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బడిబయటి పిల్లలను బడిలో చేర్పించేందుకు పాఠశాల పరిధిలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు అందాయన్నారు. ఆ కమిటీలో హెచ్‌ఎం, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు, గ్రామ అభివృద్ధి, విద్యా సహాయకులు, అంగన్‌వాడీ కార్యకర్త, డ్వాక్రా సంఘం సభ్యులు, మహిళా పోలీసు ఉంటారన్నారు. బడికి సరిగ్గా హాజరుకాని విద్యార్థులను సక్రమంగా పంపేలా ఈ కమిటీ బాధ్యత వహించాలని తెలిపారు.

తండ్రి, కొడుకు ఆత్మహత్య

కుప్పం రూరల్: మండలంలోని కంగుంది పంచాయతీ నక్కలగుట్ట గ్రామంలో కుటుంబ కలహాలతో తండ్రీకొడుకులు విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఉదంతంపై కుప్పం అర్బన్ సీఐ శ్రీధర్ కథనం మేరకు వివరాలు. గ్రామానికి చెందిన కనకరత్నం(52), కుమారుడు బాలాజీ(22) మధ్య ఆర్థిక పరమైన మనస్పర్థలతో తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో మంగళవారం రాత్రి మద్యం మత్తులో ఉన్న కనకరత్నం ఇంటికి వచ్చి కొడుకుతో గొడవ పడ్డాడు. తాను చనిపోతానని బెదిరించడంతో బాలాజీ తానే చస్తానంటూ విషం తాగాడు. ఆస్పత్రికి తరలించే ప్రయత్నంలో ఉండగానే బాలాజీ మృతి చెందాడు. దీంతో మనస్తాపం చెంది కనకరత్నం కూడా పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు. తండ్రీ కొడుకుల మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సీఐ శ్రీధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS

■ Distance/ Regular.M.Tech, B.Tech, Diploma, B.A, M.A, B.Com, M.Com, B.Sc, M.Sc, BBA, MBA, BCA, MCA, Ph.D, 10th, Inter. Maruthi Academy, Tirupati ✆ 9032030146/147.

■ Ph.D, Arts / Science - Part Time Ph.D, Engineering & Technology, B.Com, B.Sc., B.Tech, 100% Pass A.P. College ✆ 9393622612.

DIRECT FINAL YEAR

■ Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA,Regular/lateral entry.9381287629

Real Estate

FLAT FOR SALE

■ తిరుపతి,నారాయణాద్రి హాస్పిటల్ నుండి తిరుచానూరు బైపాస్‌కు వెళ్ళే రోడ్డు,రాజరత్నంనగర్‌లో శృతిఅపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్‌నెం.506 అమ్మబడును. 1436చ.అ.బ్యాంక్ లోన్‌సౌకర్యం, 9441797690.

LEASE/RENT

■ తిరుపతి , TTD న్యూ రోడ్డులో 11000 చ.అ. (2 ఫ్లోర్స్) సెమిఫినిష్డ్ బిల్డింగ్ (హాస్పిటల్స్, గోడౌన్స్,వేర్ హౌస్, కమర్షియల్, ఆఫీసులకు అనువైనది) బస్టాండ్, రైల్వే స్టేషన్‌కు దేరువలో పార్కింగ్ సౌకర్యం కలదు, ✆ 9177420777.

PLOTS FOR SALE

■ బంగారుపాళ్యం, సాయి ఆశ్రయ వెంచర్ అప్రూవ్డ్ Plot No.02, 51,104 ఫైట్స్ అమ్మకానికి అందుబాటులో కలవు. సంప్రదించండి: 9949100394.

Services

బంగారం కొనబడును

■ బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5100. సంప్ర: 9700312403, 9398394289.

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, BHASKER [My Service No.01366201 N, NAIK TS], S/o D.Krishnaiah, resident of Flat No.403, 4th Floor, Pasuparthy Manner, Near RDO Office, Karakambadi Road, Mangalam, Tirupati Urban Mandal, Tirupati Dist.-517501, A.P. (Previously residing at # 11/8, opp. SV Cotton Mill, Renigunta Road, Akkarampalli, Tirupati, Chittoor Dist. I have changed my name from BHASKER (old name) to D.BHASKAR (new name) and my Date of Birth is 02-03-1958.

TOURS & TRAVELS

■ వారణాసి యాత్ర 12-6-23, 3tier ఏసి రైలు, 16రో॥ టికెట్ ఒక్కింటికి 32వేలు, అమరనాథ్ యాత్ర 28-6-23, 16రో॥ టికెట్ ఒక్కింటికి 30వేలు ST ట్రావెల్స్. 9885853240

నాలుగులైన్ల ప్రకటనకు రూ. 375/-
అదనపు లైనుకు రూ. : 90/-
Contact
9705444178
9951602970

Wanted

■ Wanted Driver to work in Tirupati, Vehicle is XUV 500 Automatic Gear Vehicle, Mahindra Company, Contact : 9866822314.

■ తిరుపతి, శ్రీకాళహస్తి, పుత్తూరు, పీలేరు పరిసర ప్రాంతాల మండలాలలో జాన్ డీర్ ట్రాక్టర్ షోరూం నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 2 వీలర్ తప్పనిసరి. 8008100099.

■ Wanted PRO's for Admissions, Administration Officers, Contact: Seicom Junior & Degree College, Cell: 9494060614.

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20000 వరకు జీతం మరిన్ని వివరాలకై. 7815811791

■ VIP's ఇండ్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr, Q: 5th- డిగ్రీ, 10-30 వేల జీతం, భో+రూ ఫ్రీ, Hyd. Ph: 799537499

■ Urgent Job Vacancy Call Center @ Hyderabad "Just Call Yazas Basha" Q: Any Degree / Inter Contact: 87902 42216

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509588

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని $3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము, హైదరాబాద్‌లో పని చేయుటకు లేడీవార్డెన్స్, లేడీసూపర్‌వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు, వాచ్‌మెన్ కావలెను. Ph : 9391036931 / 9246585901

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం జీ: 16K-18K విజయవాడ. Ph: 9640528899/ 9640648899

■ ఇంటి వద్దనే పని. మా రియల్ ఎస్టేట్ సంస్థ గురించి ప్రొఫెషనల్ ట్రైనింగ్ ఇవ్వబడును. గవర్నమెంట్ ప్రైవేట్ ఎవరైనా పనిచేయవచ్చును. స్త్రీలకు ప్రత్యేకము. ✆ 9490598673

■ JOB VACANCY Age 18 to 45 10th To Any Degree Office job 18000 to 25000 Work from home 15000 To 18000 ✆ 9966522715

■ తిరుమలకు విద్యుత్ బస్సులు నడుపుటకు డ్రైవర్లు కావలెను. Qual: హెవీ లైసెన్స్ (18 నెలలు నిండిన) 8th పాస్, ఆకర్షణీయమైన జీతం. Yasaswi Services ✆ 7396599952, 54, 8977769667

■ తిరుపతిలో ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు రూం బాయ్స్ వెంటనే కావలెను. జీతం 11,000/- సంప్ర ✆ 9962021444

■ విజయవాడలో ప్రముఖ హోంకేర్ ఆఫీస్‌కి వృద్ధులను, పేషెంట్ లను వారి ఇంటి వద్దే చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F కావలెను. జీతం 15-20K వసతి+భోజనంతో 94942 25282, 73070 72559

■ ప్రముఖ ఆగ్రో సంస్థ నందు ఇంటి వద్దనే ఉండి జాబ్ చేయుటకు స్త్రీ/పు కావలెను. పార్ట్ టైం స్త్రీలకు ప్రత్యేకంగా.. జీతం: 18000/- జెన్యూన్ జాబ్. మొబైల్ ఫ్రీ. 7386973420

■ చిత్తూరు జిల్లాలో ప్రముఖ బ్యాంక్ అనుబంధ ఏజెన్సీలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. Debt Care Enterprises (P) Ltd. సంప్ర॥ ✆ 90104 29319

■ ప్రముఖ HBCO సంస్థలో AM/BM గా జాబ్ చేయుటకు 28 సం॥లోపు అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to డిగ్రీ (P/F), ఫ్రీ రూం, శిక్షణలో 10000/-, తర్వాత 25000 సంపాదన+ బైక్. సెల్: 8897419889.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించి పరిశీలించకుండా స్పందించిరాదు. మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే రేటు క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ లావాదేవీ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



SASI GROUP Values we live... **TIRUPATI** ✆ 0877-2223007 80963 00007 & 80964 00007 email: careers@sasi.edu.in

WALK - IN - INTERVIEW

Sasi invites hard working, passionate academicians to work at OUR RESIDENTIAL & DAYSCHOLAR CAMPUSES (SASI TANAPALLI & SASI VARADARAJA NAGAR)

S. No.	Name of the Post	Subject & Qualification	Salary (Rs.)
1	Senior Lecturers To teach JEE ADVANCED, MAIN & NEET	Mathematics, Physics, Chemistry, Botany & Zoology (PG & B.Ed)	₹1 Lakh to ₹2 Lakhs
2	Junior Lecturers To teach IPE, CBSE (XI & XII), JEE MAIN & EAPCET	Mathematics, Physics, Chemistry, Botany, Zoology & English (PG & B.Ed)	₹36,000/- to ₹1 Lakh
3	School IIT Foundation Teachers To teach Classes 6th to 10th	Mathematics, Physics & Chemistry (PG & B.Ed)	₹40,000/- to ₹1 Lakh
4	CBSE / State High School Teachers To teach Classes 6th to 10th	All Subjects (PG / Graduation with B.Ed / D.Ed)	₹24,000/- to ₹50,000/-
5	Primary School Teachers To teach Classes LKG to 5th	All Subjects (Graduation with B.Ed / D.Ed / NTT)	₹15,000/- to ₹25,000/-
6	Accountant: (M/F) M.Com, Experience in Tally.		₹12,000 - ₹15,000
7	Music Teacher: Diploma in Music (Exp. in any Music Instrument)		₹12,000/- to ₹20,000/-
8	Craft Teacher: Diploma in Craft (Exp. in Art & Craft)		
9	Drawing Teacher: Diploma in Drawing (Exp. in Drawing & Painting)		
10	Wellness Teacher/Counsellor: PG in physiology		
11	Special Educator: B.Ed in Special Education		
12	Computer Instructors: Graduate in Computers		
13	Librarian: Diploma/Bachelor/Master Degree in library science		
14	P.E.T: (M/F) D.P.Ed / B.P.Ed / M.P.Ed		
15	Electrician & Plumbers: Exp. I.T.I / Polytechnic Qualified		
16	Lab Assistants: B.Sc (Physics / Chemistry / Biology)		₹10,000/- to ₹15,000/-
17	Computer Operators: (M/F) Degree, DTP/M.S.Office, Eng & Tel Typing		
18	Record Managers: (M/F) Any Degree with Computer Knowledge		
19	Bookstore Keeper: (M/F) Any Degree with Computer Knowledge		
20	Compounder/Nurse: (M/F) Completed Nursing Training / Those who worked as nurse		
21	Wardens: (M/F) Degree Pass / Fail		₹11,000 - ₹15,000
22	Peon & Office Assistants: (M/F) 10th Pass / Fail		₹7,000 - ₹9,000

Note: 1) Excellent spoken English skills are expected for Sl No.1 to 5 Posts. 2) Maximum age limit is 48 years. 3) Attend with certificate photo copies & two passport size photos. 4) Bachelors can stay in our campus.

Interview Date and Time : 19th MARCH 2023 SUNDAY 9 AM to 1 PM | Venue : SASI TANAPALLI Campus TIRUPATI

97051 30007 & 97057 20007